పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 24, 2019.

ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

పోలింగ్ సమాచారం కోసం ప్రత్యేక యాప్

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర ముఖ్యమని , ఈ మేరకు సెక్టోరల్ అధికారులు సమర్ధవంతంగా పని చేసి ఎన్నికల నిర్వహణలో సత్ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. ఆదివారంనాడు స్థానిక పిఆర్ డిగ్రీ కళాశాలలో కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో కలక్టర్ మాట్లాడుతూ పోలింగుకు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటరు నుండి పోలింగు కేంద్రాలకు సిబ్బంది మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తరలింపు , పోలింగ్ నిర్వహణ , పోలింగు అనంతరం ఎలక్ట్రానిక్ మిషన్లను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చేంత వరకు సెక్టోరల్ అధికారులు గురుతరమైన బాధ్యత నిర్వహించవల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సిబ్బంది , ఇవిఎం మిషన్లు పోలింగు స్టేషన్లకు తరలింపు, పోలింగు స్టేషన్లలో పోలింగ్ నిర్వహణల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పోలింగు నిర్వహణ పై ప్రత్యేక యాప్‌ను రూపొందించామని ఈ యాప్ లో ఆయా పోలింగు స్టేషన్ల ప్రిసైడింగ్ అధికారుల నుండి పోలింగు సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయవల్సి ఉంటుందన్నారు. యాప్ నిర్వహణ పై సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు కలక్టరు తెలిపారు. పోలింగు నిర్వహణ పై సరైన సమాచారం ఎప్పటికప్పుడు సెక్టోరల్ అధికారులు అందజేయవల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 473మంది సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహించబోతున్నారని , సెక్టోరల్ అధికారులు రూటు అధికారులతో సమన్వయం చేసి పోలింగు నిర్వహించాలన్నారు. పోలింగు నిర్వహణలో భాగంగా ఫారం-17 బి, ప్రిసైడింగ్ అధికారి డైరీ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పోలింగు అనంతరం పోలింగు స్టేషన్ల నుండి స్ట్రాంగు రూమ్‌కు ఇవిఎం తరలింపును సెక్టోరల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి అన్ని స్థాయిల సిబ్బందికి శిక్షణలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పిఓలు, ఎపిఓలకు మొదటి విడత శిక్షణలు పూర్తి చేసామని, రెండవ విడత ఈ నెల 30,31 తేదీల్లో చేపడతామన్నారు. ప్రతీ పోలింగు స్టేషన్‌లో ప్రిసైడింగ్ అధికారితో పాటు మరో నలుగురు అదనపు సిబ్బంది పని చేస్తారని ఈ మేరకు జిల్లాలో ఆదివారంనాడు ఆయా డివిజన్ కేంద్రాల్లో 20 వేల మంది సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. సిబ్బందికి శిక్షణ సమయంలోనే సందేహాలను నివృతి చేస్తున్నామని, దీని ద్వారా విధులు సక్రమంగా నిర్వహించడానికి, తప్పులు జరకుండా ఉంటుందన్నారు. పోలింగు కేంద్రాలు విధులు నిర్వహించే సిబ్బందికి 25వ తేదీన అబ్జర్వరు సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహించి ఆయా కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని కలక్టరు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సక్రమంగా పని చేయాలని కలక్టర్ తెలిపారు. మహిళలకు వీలైనంత వరకు దగ్గర ప్రాంతాలను కేటాయించడం జరుగుతుందన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఓ జి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

(ఎన్నికల మీడియా సమాచార కేంద్రం, కలెక్టరేట్)